అమెరికాలో నిర్వహించే వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ సదస్సుకుమేయర్‌కు ఆహ్వానం

కార్పొరేషన్, నవంబర్ 21 : వచ్చే ఏడాది జనవరి 21 నుంచి 23 వరకు అమెరికాలో నిర్వహించనున్న వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ సదస్సుకు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్‌రావుకు ఆహ్వానం అందింది. వరల్డ్ ఆఫ్ కాంక్రీట్ సంస్థ 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమెరికా లాస్ వేగాస్ కన్వెన్షన్‌లో పెద్ద ఎత్తున సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుకు సంబంధిత సంస్థ ఆహ్వానం పంపింది. గత 50 సంవత్సరాలు కన్‌స్ట్రక్షన్ ఇండస్ట్రీలో సేవలందించిన ఈ సంస్థ తన వార్షికోత్సవ వేడుకలు జరుపుకుంటూ వివిధ రకాల అత్యాధునిక టెక్నాలజీ సంబంధించిన పరికరాలను, మెటిరియల్స్‌ను ప్రదర్శిస్తూ సదస్సును ఏర్పాటు చేసింది. దీనికి ఆహ్వానం పలుకుతూ లేఖ పంపించారు.

ఎస్సీ వర్గీకరణపై మాట తప్పిన సీఎం రేవంత్

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనిల్

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు అనిల్

జమ్మికుంట, నవంబర్ 21 : ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడతానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేక మాట తప్పారని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాలల ఒత్తిడికి సీఎం తలొగ్గారని, వర్గీకరణ అమలు కోసం పోరాటాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం తునికి వసంత్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. వర్గీకరణపై సీఎం చేస్తున్న జాప్యాన్ని సహిచేదిలేదన్నారు. కొంత మంది మాల ఎమ్మెల్యేలు కాంగ్రెస్ విధానాలను, సీఎం చేవ్లేళ డిక్లరేషన్‌ను ధిక్కరించి మాట్లాడుతున్నారని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ నెల 30న మండల కమిటీ నియమిస్తామని తెలిపారు. రేనుకుంట్ల సాగర్, ఆదిత్య, శ్రీనివాస్, అంజయ్య, రాజేందర్, మధునయ్య, గణపతి, అశోక్, సదానందం, అనిల్, నవీన్, సంపత్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

శంకరపట్నం: జెండా ఎగురవేస్తున్న నాయకులు

శంకరపట్నం, నవంబర్ 21: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో గురువారం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అన్ని గ్రామాల్లో ముదిరాజ్ జెండాలను ఎగురవేశారు. అనంతరం మండల కేంద్రంలో ముదిరాజ్ మహా సభ మండలాధ్యక్షుడు పొలవేని బిక్షపతి మాట్లాడారు. ముదిరాజ్ మహా సభ మత్స్యకారులను ఏకం చేసి, వారి జీవితాలలో గణనీయమైన మార్పును తీసుకువచ్చిందన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప, నియోజకవర్గ ఇన్‌చార్జి గూళ్ల రాజు, మండల యూత్ అధ్యక్షుడు పోలు భరత్, నాయకులు పిట్టల సమ్మయ్య, ఎడ్ల తిరుపతి, భాగయ్య, పుష్ప రాజు, ఎడ్ల సదయ్య, శివ పాల్గొన్నారు.

చొప్పదండి, నవంబర్ 21: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించారు. సంఘం గౌరవాధ్యక్షుడు చీకట్ల లచ్చయ్య, అధ్యక్షుడు కుందేళ్ల బాలకిషన్, ఉపాధ్యక్షుడు పిడుగు తిరుపతి, చిల్ల ఐలయ్య, నరసయ్య, యమ రమేశ్, ఈర్ల స్వామి, మల్లేశం, రాజేశం పాల్గొన్నారు.

తెలంగాణచౌక్, నవంబర్ 21: నగరంలోని ముదిరాజ్ సంఘ కార్యాలయంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని, ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను ముదిరాజ్ మహాసభ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం జెండా ఎగుర వేశారు. ముదిరాజ్ జిల్లా కమిటీ సభ్యులతో పాటు అనుబంధసంఘాల నాయకులు పాల్గొన్నారు. సైదాపూర్, నవంబర్ 21: మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు. ముదిరాజ్ మహా సభ జిల్లా ఉపాధ్యక్షుడు రాయిశెట్టి చంద్రయ్య ఆధ్వర్యంలో జెండావిష్కరించారు.

దేవుడి ప్రతిరూపాలు వైద్యులు, పోలీసులే

పోలీస్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఐజీ విజయ్ కుమార్

పూలమొక్కను అందజేస్తున్న సిబ్బంది

రాంనగర్, నవంబర్ 21 : భగవంతుడు ప్రజలను రక్షించడానికి ప్రతిసారి భూమి మీదకు రాలేడు.. కాబట్టి భగవంతుడి ప్రతిరూపాలుగా, భూమీద డాక్టర్ , పోలీసులను సృష్టించాడని ఐజీ విజయ్ కుమార్ పేర్కొన్నారు. రాంనగర్‌లోని పోలీస్ శిక్షణ కళాశాలలో 1102 మంది స్టైఫండరీ క్యాడేట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరేందుకు సిద్ధమయ్యారు. కాగా, గురువారం పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అవినీతి నిరోధక శాఖ డీజీ విజయ్ కుమార్ హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి హాజరైన డీజీ విజయ్ కుమార్‌కు ఘనంగా స్వాగతించి, గౌరవ వందనం సమర్పించారు. శ్రీనివాస్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఫిబ్రవరి 21న శిక్షణ ప్రారంభమై నేటితో ముగిసిందని శిక్షణ డీజీపీ అభిలాష్ బిస్ట్ సూచనల మేరకు అభ్యర్థులకు కానిస్టేబుల్ స్థాయి నుంచి సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి వరకు మారుతున్న అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వారికి శిక్షణ ఇచ్చిన కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఇండోర్, ఆవుట్ డోర్ సిబ్బందిని అభినందించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. శిక్షణలో ప్రతిభ చూపిన శిక్షణార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

గ్రూప్-2 అభ్యర్థులకు మాక్ టెస్టులు

కలెక్టరేట్, నవంబర్ 21 : గ్రూప్-2 పరీక్షలు రాసే మైనార్టీ అభ్యర్థులకు మాక్ టెస్టులు నిర్వహించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బీ పవన్‌కుమార్ తెలిపారు. ఔత్సాహిక అభ్యర్థులు ఈ నెల 29లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. డిసెంబర్ 2, 3, 9, 10 తేదీల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు మాక్ టెస్టులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మాక్ టెస్టు కోసం http//forms.gle/Adu86Q7rJWMV6AxX9లింక్ ద్వారా తమ పేర్లు నమోదు చేసుకొని, సంబంధిత ఫాం జిల్లా మైనార్టీ కార్యాలయంలో కూడా పొందవచ్చని గురువారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా రావుల రామేందర్, S/o. హేమచందర్, R/o. మంకమ్మతోట, కరీంనగర్ గారు మార్టిగేజ్ లోను నిమిత్తము కరీంనగర్‌లోని రాంపూర్ (గణేష్‌నగర్) నందు సర్వే నెం. 320, ప్లాటు నెం 11, విస్తీర్ణం 182.40 చ.గ.లలో నిర్మితమైన RCC గృహము నెం. 8-4-226/6/2/1 గల దానిని PUNJAB NATIONAL BANK, బస్‌స్టాండ్ రోడ్ బ్రాంచ్, కరీంనగర్ గారికి తనఖా పెట్టుటకు దరఖాస్తు సమర్పించియున్నారు. లోగడ రావుల రామేందర్ గారు ఇట్టి ఇంటి ప్లాటును రావుల రాజేందర్, S/o. హేమచందర్, R/o. మంకమ్మతోట, కరీంనగర్ గారి నుండి రిజిస్టర్డ్ జాయింట్ రైట్స్ రిలీజ్ డీడ్ నెం. 5216/2014 ద్వారా పొందినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లీన డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెంబర్లు 1205/1987 & 2195/2005 గలవి పోయినవని రావుల రామేందర్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్లపై గాని లేదా పై ప్రాపర్టీపై గాని ఎవరికైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (15) రోజులలో క్రింది విరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్, బస్‌స్టాండ్ రోడ్, బ్రాంచ్, కరీంనగర్ గారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- **సాన చంద్రమోహన్** అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ మంకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

సైదాపూర్, నవంబర్ 21: మండలకేంద్రంలోని సైదాపూర్ రైతువేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు బావితరాల పంట అన్నారు. సాంప్రదాయ నూనె గింజల కంటే 4 రెట్లు అధికంగా దిగుబడి ఉంటుందని తెలిపారు. పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డివిజన్ ఉద్యాన వన అధికారి మంజూవాణి, ఏవో వైదేహి, ఏఈవోలు రజిత, తిరుపతి, రజనీ కాంత్, సుష్మ, వంశి, రాజు ఉన్నారు.

వాలీబాల్‌లో ప్రతిభ

సైదాపూర్, నవంబర్ 21: మండలంలోని ఆకునూన్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు వాలీబాల్ పోటీలో ప్రతిభ చూపారు. ఈ నెల 19న శంకరపట్నంలో నిర్వహించిన పోటీల్లో బీచ్ వాలీబాల్‌లో అండర్-14 బాలికల విభాగంలో ప్రథమ, అండర్ -17 బాలికల విభాగంలో ద్వితియ అండర్ -14 బాలుర విభాగంలో ద్వితియ అండర్ -17 బాలుర విభాగంలో ద్వితియ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా హెచ్ఎం రామస్వామి, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ స్థాయి పోటీలకు జమ్మికుంట

జమ్మికుంట, నవంబర్ 21: పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థి రేణికుంట్ల మల్లికార్జున్ జాతీయ స్థాయి హామర్‌త్రో పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల హనుమకొండలోని నెహ్రూ స్టేడియంలో రాష్ట్రస్థాయి హామర్‌త్రో పోటీ ల్లో మల్లికార్జున్ రాణించాడు. ప్రథమ స్థానంలో నిలిచాడు. జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించాడు. కాగా, జాతీయ స్థాయి హామర్‌త్రో పోటీలకు ఎంపికైన విద్యార్థి మల్లికార్జున్‌ను మండల విద్యాధికారి హేమలత, ప్రధానోపాధ్యాయుడు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

కలెక్టర్ పమేలా సత్పతి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

కొత్తపల్లి, నవంబర్ 21 : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కొత్తపల్లి(హవేలీ)లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం ప్రార్థన కార్యక్రమానికి ఆయన హాజరై, విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. పాఠశాలల్లో విద్యా విధానంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వంద ప్రభుత్వ పాఠశాలల్లోని 200 మంది ఉపాధ్యాయులకు లైఫ్ స్కిల్స్‌పై శిక్షణ ఇస్తున్నామని, ఉపాధ్యాయులు విద్యార్థులకు తరగతిగదితో పాటు ప్రయోగాత్మక విద్యను బోధిస్తారన్నారు. ముఖ్యంగా భూమి విస్తీర్ణం, నేల రకం, కాలానికి అనుగుణంగా పంటల ఎంపిక, సేంద్రియ ఎరువులు, వాతావరణం అంచనా, మార్కెటింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రయోగాత్మక బోధన ఈ లైఫ్ స్కిల్స్ విద్యలో భాగమని తెలిపారు. తద్వారా విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో అవగాహన పెంపొందించుకొని భవిష్యత్‌లో ఆయా రంగాల్లో నిష్ణాతులవుతారని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు స్వయంగా ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్‌లో విత్తనాలు నాటుతున్న విధానాన్ని పరిశీలించి, పలు సూచనలు చేశారు. కొత్తపెల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, సైన్స్ అధికారి జైపాల్‌రెడ్డి, జన్య ఫౌండేషన్ మేనేజర్ సురేంద్ర కుమార్, ఎంఈవో అజీం, తహసీల్దార్ రాజేశ్, హెచ్ఎం వెంకట పద్మాదేవి పాల్గొన్నారు.

రాంనగర్ : ఐజీతో ఏఆర్ కానిస్టేబుళ్లు

డ్రగ్స్, నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

ఎక్సైజ్ సమీక్షా సమావేశంలో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

రాంనగర్, నవంబర్ 21 : డ్రగ్స్, నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ ఐజీ కమలాసన్ రెడ్డి అన్నారు. గురువారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఎక్సైజ్ అధికారుల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో కమలాసన్ రెడ్డి కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ఎక్సైజ్ సూపరింటెండెంట్ల పరిధిలో జరుగుతున్న పనితీరుపై సమీక్షించారు. ముందుగా ఎక్సైజ్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అధికారులతో కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ ఎక్సైజ్ అధికారులు డ్రగ్స్, గంజాయి, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ తోపాటు నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని ఆదేశించారు. కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ టీ డేవిడ్ రవికాంత్, అసిస్టెంట్ కమిషనర్ వరప్రసాద్, కరీంనగర్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి ఎక్సైజ్ సూపరింటెండెంట్లు శ్రీనివాసరావు, ఏ సత్యనారాయణ, ఎస్ పంచాక్షరీ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఏఆర్ కానిస్టేబుల్స్ పాసింగ్ అవుట్ పరేడ్..

కరీంనగర్‌లోని సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో రాచకొండ కమిషనరేట్‌కు చెందిన 248 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు 9 నెలల బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్‌ని పూర్తి చేశారు. కాగా, గురువారం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐజీ వీబీ కమలాసన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథికి కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి, సీటీసీ ప్రిన్సిపాల్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్ పూలతో స్వాగతం పలికారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. సీటీసీ ప్రిన్సిపల్ శిక్షణ పూర్తి చేసిన ట్రైనీ కానిస్టేబుల్స్ చేత పోలీస్ శాఖలో ఎంతో నిజాయితీతో, అంకిత భావంతో ప్రజలకు సేవలందిస్తామని ప్రమాణం చేయించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు అద్భుతమైన దీక్షంత్ పరేడ్ చేశారు. అనంతరం సీటీసీ ప్రిన్సిపాల్ ట్రైనింగ్ సెంటర్, శిక్షణపై వివరించారు. ఈ శిక్షణ సజావుగా సాగేలా కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, అన్ని విధాలా సహాయపడ్డారనీ, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శిక్షణలో అద్భుత ప్రతిభ చూపిన విజేతలకు ఐజీ కమలహాసన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ ట్రైనీ కానిస్టేబుళ్లను తీర్చిదిద్దిన అధికారులకు అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏసీపీ వేణుగోపాల్, కమిషనరేట్ చెందిన అధికారులు సీటీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

చొప్పదండి, నవంబర్ 21 : మండలంలోని రుక్మాపూర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ శిక్షణ పాఠశాల విద్యార్థులు రిశ్వంత్, హర్షిత్, తేజేశ్వర్ విద్యార్థులు కరీంనగర్ రత్నం గ్లోబల్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్స్ 2024 టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చూపి ఈ నెల 28న నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ శ్రీకాళహస్తీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ శ్రీ కాళహస్తీ,ఉపాధ్యాయులు అభినందించారు.

రెజ్లింగ్‌లో సత్తాచాటిన లక్ష్మిప్రియ

లక్ష్మీప్రియయాదవ్

వీణవంక, నవంబర్ 21: ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాయిత లక్ష్మీప్రియ యాదవ్ నేషనల్ రెజ్లింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించి సత్తాచాటింది. మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాయిత లక్ష్మీయాదవ్ బెజ్జంకిలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. పటాంచెరువులోని ఇస్లాంపూర్‌లో రెజ్లింగ్‌లో శిక్షణ తీసుకుంటున్న లక్ష్మీప్రియ ఈ నెల 18 నుంచి 20 వరకు ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో నిర్వహించిన 60 కేజీల విభాగంలో నేషనల్ గ్రాప్లింగ్ (రెజ్లింగ్)లో సత్తాచాటి గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా గ్రామస్తులు, మండల ప్రజలు లక్ష్మీప్రియయాదవ్‌కు అభినందనలు తెలిపారు.

సమగ్ర సర్వే పరిశీలన..

కరీంనగర్ రూరల్, నవంబర్ 21 : మండలంలోని నగునూర్ గ్రామంలో చేపడుతున్న కుటుంబ సర్వేను అదనపు కలెక్టర్ ట్రిపుల్ దేశాయ్ ప్రత్యేక్షంగా పరిశీలించారు. ఎన్యూమరేటర్ల ఏ విధంగా సర్వే చేస్తున్నారు. కోడింగ్‌ను పరిశీలించారు. ఉపాధి, తదితర అంశాలపై వివరాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్‌మోహన్‌రెడ్డి, కార్యదర్శి లచయ్య, ఆర్ఐ కనుకరాజు, కారోబార్ ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యత ఇవ్వాలి

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 21 : సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యత ఇవ్వాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ సూచించారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా దవాఖానలోని పిల్లల పరిరక్షణ కేంద్రం, లేబర్ రూం, గర్భిణులకు అందించే సేవలపై ఆరా తీశారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. కాగా, మొదటి సారిగా దవా ఖానను సందర్శనకు వచ్చిన జిల్లా వైద్యాధికారిని సూపరింటెండెంట్ రాజేందర్‌రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు, ఆర్ఎంవో సుధాకర్ రావు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్‌తో పాటు సిబ్బంది శాలువాతో సన్మానించారు.

జిల్లా జైలులో రీజనల్ రీట్రీట్

రాంనగర్, నవంబర్ 21 : కరీంనగర్ జిల్లా జైలులో జోన్ స్థాయి రీట్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ రేంజ్ జైళ్లశాఖ డీఐజీ సంపత్, శాతావాహన యూనివర్శిటీ వీసీ ఉమేష్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జైలు సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖైదీల సంక్షేమం, సిబ్బంది, క్రమశిక్షణ, భద్రత తదితర విషయాలపై జైళ్లశాఖ సిబ్బందికి వివరించారు. భవిష్యత్‌లో జైళ్లశాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా చేపట్టవలసిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. అనంతరం డీఐజీ సంపత్ మాట్లాడుతూ జైళ్లశాఖలో తీసుకుంటున్న చర్యలు, సిబ్బంది సంక్షేమంపై సిద్దిపేట జిల్లాలో ఆధునిక పరిజ్ఞానంతో నిర్మిస్తున్న జైలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జైలు వైద్యాధికారి వేణుగోపాల్, జైలర్లు శ్రీనివాస్, రమేష్, పర్శరాం, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమానికి రూ. లక్ష సాయం

అనూష ఆధ్వర్యంలో సామగ్రిని అందజేస్తున్న మాట

విద్యానగర్, నవంబర్ 21 : గణేశ్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగి కడార్ల ప్రభాకర్ కూతురు అనూష అమెరికాలోని మన్నీసోటాలో ఉంటూ ఓ వృద్ధాశ్రమానికి సాయం చేసి, ఉదారతను చాటుకుంది. వెలిచాల గ్రామంలో స్పందన సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాన్ని నడిపిస్తున్నారు. కాగా, ఆశ్రమ నిర్వాహకులు మంచికట్ల శ్రీనివాస్ ఆశ్రమంలో 25 మంది వృద్ధులు ఉన్నారని, వారికి అవసరమైన వస్తువులు, సాయం చేయాలని మాట (నిన్నేసోట ఏరియా తెలంగాణ అసోసియేషన్)కు విన్నవించారు. స్పందించిన అనూష తన ప్రాంతంపై మక్కువతో రూ. లక్ష విలువైన సామాగ్రిని సంస్థకు గురువారం అందజేశారు. బీరువా, బెడ్, కుర్చీలు, టేబుల్, పరుపులు అందజేశారు. అనూషను మాట సంస్థను ఆశ్రమ నిర్వాహకులు అభినందించారు.

ఉన్నత విద్యామండలి చైర్మన్‌ను కలిసిన పేర్వాల

కమాన్‌చౌరస్తా, నవంబర్ 21 : ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డిని కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ పెరియాల రవీందర్ రావు గురువారం మర్యాదపూర్వంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 21 : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకనుగుణంగా పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోలంపెల్లి ఆదర్శన్ రెడ్డి, గంప చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం హుజూరాబాద్ మండల కార్య నిర్వాహక సమావేశం మండల శాఖ అధ్యక్షుడు పొద్దుటూరు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తుందన్నారు. గత దశాబ్ద కాలంగా ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నింటినీ ప్రభుత్వం పరిష్కరించాలన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ పోటీల్లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ

కొత్తపల్లి, నవంబర్ 21 : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ సీబీఎస్ఈ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు పొందారు. మెమోరీ గేమ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న మీనాక్షి (9వ తరగతి) వ్యాసరచన పోటీలలో రెండో బహుమతి, ప్రత్యూష (7వ తరగతి) మెమోరీగేమ్‌లో రెండో బహుమతిని పొందారు. వారిని విద్యాసంస్థల చైర్మన్ ఫాతి మారెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

చిగురుమామిడి, నవంబర్ 21: మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న పార్థసారథి ఇల్లంతకుంట మండలానికి బదిలీ అయ్యారు. ఇటీవల కొద్ది రోజులుగా మండలంలో జరిగిన పరిణామాల దృష్ట్యా బదిలీ చేయడం జరిగింది. ఇల్లంతకుంటలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న వరలక్ష్మి ఉద్యోగోన్నతిపై వెళ్లగా, ఖాళీ ఏర్పడడంతో పార్థసారథిని చిగురుమామిడి నుంచి ఇల్లంతకుంటకు బదిలీ చేశారు. శుక్రవారం ఉత్తర్వులు జారీ కానున్నాయి.

జాతీయ చదరంగ పోటీలకు జీనియస్ చెస్ అకాడమీ క్రీడాకారిణి

కొత్తపల్లి, నవంబర్ 21 : కలకత్తాలో ఈ నెల 20 నుంచి ప్రారంభమయ్యే జాతీయ స్థాయి అండర్-19 చదరంగ పోటీలకు కరీంనగర్‌లోని జీనియస్ చెస్ అకాడమీకి చెందిన క్రీడాకారిణి శ్లోక యుక్తీ ఎంపికైనట్లు వ్యవస్థాపకుడు కంకటి కనకయ్య, డైరెక్టర్ కంకటి అనూప్‌కుమార్